# దేశ భవిష్యత్తు..

## యువత చేతిలోనే..

-సమస్యలపై ఏబీవీపీ
పోరాటం అద్భుతం..
-నాటి కార్యకర్తలు..
నేడు ఉన్నతంగా ఎదిగారు..
-రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



సిద్దిపేట, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23 : విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వ్యక్తి వికాసం కోసం కాకుండా జాతీయ వికాసం కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఏబీవీపీ నుండి ఎంతోమంది గొప్ప నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల ఉద్ఘాటన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు. 2వ పేజీలో...




# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్23 : తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటి న్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారద ర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపా యింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మో దీ సోమవారం వీడియో కాన్ఫ రెన్సింగ్ ద్వారా కొత్తగా నియా మకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్ మెంట్ లెటర్‌లను పంపిణీ చేశా రు. ఈ సందర్భం గా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియ మితులైన వారిని అభినందించా రు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగి ందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటు ంబాలకు హృదయపూర్వకంగా 2వ పేజీలో...



## నేడు సూర్యుడి అత్యంత దగ్గరగా

# 'నాసా' పార్కర్

న్యూయార్క్ : సూర్యుడికి అత్యంత సమీపానికి వెళ్లిన స్పేస్‌క్రాఫ్ట్‌గా 'నాసా' పార్కర్ సోలార్ ప్రోబ్ రికార్డు సృష్టించబోతోంది. సూర్యగోళంపై పరిశోధనల కోసం అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 2018లో అంతరిక్ష నౌకను ప్రయోగించింది. అప్పటినుంచి సూర్యుడి దిశగా సుదీర్ఘ ప్రయాణం సాగిస్తూనే ఉంది. మంగళవారం ఇది లోకబాంధవుడికి అత్యంత సమీపంలోకి వెళ్లనుంది. అంటే భాస్కరుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల (6 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి చేరుకుంటుంది. ఒక ఫుట్‌బాల్ మైదానాన్ని ఊహించుకుంటే ఒకవైపు సూర్యుడు, మరోవైపు భూమి ఉంటాయని, 4 యార్డ్ లైన్ వద్ద పార్కర్ ఉ ంటుందని నాసా సైంటిస్టు జో వెస్ట్‌లేక్ చెప్పారు. 2వ పేజీలో...

# మహిళలకు

## లక్ష కోట్ల రూపాయల రుణాలు

-ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తాం
-ప్రజా ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23: ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తాం. కోటీశ్వరులుగా తయారు చేస్తాం. ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 2వ పేజీలో...



## ఘనంగా పీవీ సింధు

# వివాహం

రాజస్థాన్ : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వివాహం ఉదయ్ పూర్‌లో ఆదివారం రాత్రి 11.20 గంటలకు ఘనంగా జరిగింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్తసాయితో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ సరస్సులో ఉన్న రఫల్స్ హెూటల్ ఈ వివాహ వేడుకకు వేదికగా నిలిచింది. పెళ్లి ఫొటోలను ఇరు ఫ్యామిలీలు ఇంకా విడుదల చేయలేదు. హైదరాబాద్ లో డిసెంబర్ 24న పీవీ సింధు మ్యారేజ్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తామని ఆమె కుటుంబ సభ్యులు ఇటీవల వెల్లడించారు.


2వ పేజీలో...

రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




## పారదర్శకంగా ఉద్యోగ

# నియామకాలు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు.


2వ పేజీలో...

## ఇన్ఫోసిస్ నారాయణమూర్తి

# వ్యాఖ్యలు

70 గంటల పనిదినాలపై కొనసాగుతున్న చర్చ
విభేదించిన ఎంపి కార్తీ చిదంబరం

న్యూఢిల్లీ,డిసెంబర్23 : అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పన పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్చ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఆయన అభిప్రాయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం విభేదించారు.



## ప్రమాదంలో..

# వివాహ వ్యవస్థ !

ఢిల్లీ,: మానవ సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉ ంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉ ంటుందని తెలిపింది.

తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవ

వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది.

ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

సూర్యుడి నుంచి వెలువడే ఉష్ణానికి దెబ్బతినకుండా బలమైన హీట్ షీల్డ్ అమర్చారు. ఇది 1,371 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను కూడా తట్టుకోగలదు. సూర్యుడికి దగ్గరగా వెళ్లిన తర్వాత వచ్చే ఏడాది సెప్టెంబర్ దాకా అదే కక్ష్యలోకి సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుంది. సూర్యుడి ఉపరితలం కంటే కరోనా ఎందుకు వందల రెట్లు ఎక్కువ వేడిగా ఉంటుందన్న సంగతి తెలుసుకోవడానికి పార్కర్ తగిన సమాచారం ఇస్తుందని నాసా సైంటిస్టులు భావిస్తున్నారు.

## నూతన వాదువరులను ఆశిర్వదించిన: ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దంపతులు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి కుమారుడైన కార్తీక్ వివాహం అర్ని తో నిన్న రాత్రి ఘనంగా జరిగింది. గండిపేట లోని గోల్కొండ రిసార్ట్స్ లో జరిగిన వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మంత్రులు, రాజకీయ నాయకులు, పోలీస్ శాఖ తో పాటు ఇతర శాఖలకు చెందిన అధికారులు, బంధుమిత్రులు వివాహానికి హాజరై కార్తీక్, అర్ని లను దీవించారు.

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి...**

అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని



కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై

ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

## పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

**మొదటిపేజీ తరువాయి...**




అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో జఖఎ/ డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి...**

సుదీర్ఘంగా పని చేయాలని చెప్పడం అర్థరహితం అని, ముందు సమర్థతపై దృష్టిపెట్టాలని కౌంటర్ ఇచ్చారు. '70 పని గంటల విధానాన్ని సమర్థిస్తూ నారాయణమూర్తి గత కొంతకాలంగా వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో ఆయన మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'భారత్ వారానికి ఆరు పనిదినాల నుంచి ఐదు రోజుల పనికి మారడంపై నేను తీవ్ర అసంతృప్తిగా ఉన్నా. వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై నాకు నమ్మకం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయులు విశ్రాంతి తీసుకోవడం కాదు త్యాగాలు చేయాలి. నేను ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకే ఆఫీసుకు వెళ్లి.. రాత్రి 8.40 గంటలకు బయటికొస్తా. వారానికి ఆరున్నర రోజులు పనిచేస్తా' అని వ్యాఖ్యానించారు. దీనిపై కార్తీ చిదంబరం స్పందిస్తూ.. నారాయణమూర్తి అభిప్రాయంపై విమర్శలు గుప్పించారు. 'సుదీర్ఘంగా పనిచేయడం అనేది అర్థరహితం. దానికి బదులుగా సమర్థతపై దృష్టిపెట్టాలి. అసమర్థమైన, నాసిరకం మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ఎదుర్కొంటూ మన రోజువారీ జీవితం ఒక పోరాటంలా సాగుతోంది. మంచి సామాజిక క్రమం, సామరస్య పరిస్థితుల కోసం వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యం. వాస్తవానికి మనం వారానికి 4 రోజుల పని విధానానికి మారాలి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల కల్లా పని ముగియాలి' అని కాంగ్రెస్ ఎంపీ వివరించారు.ఆ మధ్య ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన 'ది రికార్డ్' అనే పాడ్‌కాస్ట్ తొలి ఎపిసోడ్‌లో మాట్లాడిన నారాయణమూర్తి.. ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే శ్రమించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణమూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

# దేశ భవిష్యత్తు.. యువత చేతిలోనే..

**మొదటిపేజీ తరువాయి...**

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏబీవీపీలో పనిచేసినవారు ఎంత ఎత్తుకు ఎదిగిన జాతీయ భావాలను మాత్రమే కలిగి ఉంటారన్నారు. దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు. దేశ ప్రగతి కోసం విద్యార్థులు సరికొత్త ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి భరతమాత సేవలో తరించాలని దేశాన్ని విశ్వగురువు చేయాలన్న వివేకానందుని లక్ష్యం వైపు పయనించాలన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భవం ఉండాలని, కలలు కనడంతోనే సరిపెట్టుకోకుండా దాన్ని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు అఖిల భారత సంఘటన కార్యదర్శి ఆశిష్ చౌహాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏబీవీపీ ప్రస్థానం అన్నింటికన్నా భిన్నమైందని, ఏబీవీపీ సామాజిక సమస్యలపై కూడా పోరాటం చేస్తుందన్నారు. హిందీని జాతీయ భాషగా పరిగణలోకి తీసుకోవాలని మొదటగా సూచించింది ఏబీవీపీ అని గుర్తు చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నక్సలిజాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోగలదన్నారు. విద్యార్థులందరూ శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు

జానారెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ 75 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు 55 లక్షల మంది అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ రానున్న రోజుల్లో ఏబీవీపీని మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు.ఏబీవీపీ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు సమస్య ఉన్నచోట ఏబీవీపీ ఉంటుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తుందన్నారు.ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని మెడలు వంచి గద్దె దించిన ఘనత ఏబీవీపీకి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్ జి తోపాటు పలువురు ఏబీవీపీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు ఉన్నారు.

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

### నాలుగ రోజుల పాటు సొతూరులోనే మకాం

కడప, : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నేటినుంచి పులివెందులలో పర్యటించ నున్నారు. మంగళవారంనుంచి నాలుగు రోజుల పాటు సొంత నియోజవర్గంలో జగన్ పర్యటిస్తారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని.. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పర్యటన మొదలవుతుంది. ఈ నెల 27న సాయంత్రం తిరిగి బెంగళూరుకు వెళ్ళిపోతారు. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు. 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించి.. పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారు. ÷ులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో వైఎస్ జగన్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి వైఎస్ జగన్ హాజరవుతారు. అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధవారం కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. "అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టుకున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హెూంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోదీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్ షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బిజెపి మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ ఆర్గనైజర్ పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికి రాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బిజెపి నాయకులు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటతో వెక్కిరించిన తీరుగానే బిజెపి అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బిజెపి గణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగుల మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బిజెపి సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉంది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనంలోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హెూంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.




**హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** డిజిటల్ చానల్స్ స్వసంత్ర గొంతు లపై దాడులు అక్రమ కేసులు పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి అందవలసిన అక్రేడేషన్లు హెల్త్ కార్డులు ఇంటి స్థలాల లాంటి కనీస హక్కులను డిజిటల్ జర్నలిస్టులను దూరం పెడుతున్నారని ముఖ్య ఉద్దేశంతో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందర్ భాను ల అధ్యక్షతన డిజిటల్ చానల్స్ జర్నలిస్ట్ మీట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసి రౌండ్ టేబుల్ కార్యక్రమాన్ని డిజిటల్ చానల్స్ సీఈవోలు జర్నలిస్టులు పాల్గొని మన సమస్యలపై హక్కుల కోసం గొంతు కలుపుదామని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లు: డిస్టాల్ మీడియా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రక్షణ కల్పించాలని న్యూస్ అనాలసిస్ అందిస్తున్న డిజిటల్ చానల్స్ ఈ పేపర్స్ ను మీడియా గా గుర్తించాలని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ డిపార్ట్మెంట్ల ప్రకటనలు డిజిటల్ మీడియాకు కూడా ఇవ్వాలని యూట్యూబ్ ఛానల్స్ అక్రిడేషన్ జీవోను సవరించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిజిటల్ చానల్స్ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చ..: డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని దాడులకు కేసులకు గురైన వారికి లీగల్ సర్వీలు అందించాలని దీనికోసం లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని స్కిల్స్ టెక్నాలజీ వర్క్ షాపులు నిర్వహించుకోవాలని డిజిటల్ చానల్స్ కు వస్తున్న థర్డ్ పార్టీ క్లెయిమ్స్ మానిటైజేషన్ పై అవగాహన కల్పించాలని దానికోసం సహరించి కోవాలని చానల్స్ స్వతంత్రతను కాపాడుకోవాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది అనంతరం డిజిటల్ చానల్స్ మరియు జర్నలిస్టుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా వెబ్ ఛానల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ .ఆన్లైన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే తిరుపతిరెడ్డి. వివిధ డిజిటల్ న్యూస్ ఛానల్ సీఈఓ లు జర్నలిస్టులు దాదాపు 50 డిజిటల్ చానల్స్ ప్రతినిధులు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** జమ్మికుంట సీనియర్ జర్నలిస్ట్ ఎండి నసీరుద్దీన్ కుమారుడి వివాహం జరగగా ఆదివారం రోజున జమ్మికుంట మండలంలో పలు కార్యక్రమాలకు పర్యటించిన బల్మూరి వెంకట్ , నూతన వధూవరులను నసీరుద్దీన్ నివాసంలో ఆశీర్వదించారు. బల్మూరి తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాధవరావు, సుంకరి రమేష్ పర్లపల్లి నాగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

# ఆన్లైన్ మోసాలకు గురికాకండి



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురికా వద్దని షీ టీం ఇన్చార్జ్ స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో ధర్మారం మండలం నంది మ్యాడారం లోని బాలికల సోషల్ వెల్ఫేర్ స్కూల్ మరియు కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, ప్రిన్సిపాల్ యుగేందర లక్ష్మి,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:**అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని




అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ అప్పగింత



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ సోమవారం సెల్ ఫోను అప్పగించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టం పల్లికి చెందిన వరాల సాత్విక్ తన సెల్ ఫోన్ ను కమాన్ పూర్ లో ఎక్కడో పడవేసుకొని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కమాన్ పూర్ పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసుకొని ఫోన్ గుర్తించి 14 వేల విలువగల సెల్ ఫోను బాధితుడికి అప్పగించారు. ఎవరైనా సెల్ ఫోను పోగొట్టుకున్న వాళ్ళు సి ఈ ఐ ఆర్ పోర్టల్లో నమోదు చేసుకొని మొబైల్ తిరిగి పొందాలని ఎస్ఐ కొట్టే ప్రసాద్ కోరారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాహనదారులారా జర జాగ్రత్త

**ఆదమరిచారు ఇంతే సంగతులు..**

**రాత్రివేళ వాహనదారులు జర జాగ్రత్తగా నడపాలి..**



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** రోడ్డు పక్కనే పెద్ద గోతి చీకటిలో మాత్రం కనిపించదు. వివరాలకు వెళ్తే కమాన్ పూర్ నుండి ఎఫ్ సి ఐ కి వెళ్లే దారిలో సిద్ది పల్లె పాఠశాల వద్ద రోడ్డు ప్రక్కనే పెద్ద గుంత ఉంది. రోడ్డుకు రైతులు సాగునీరు పొలాల్లోకి పెట్టేందుకు పైపులు వేశారు. ఆ పైపు పూర్తిగా పగిలిపోవడంతో రోడ్డుకు ఆనుకొని పెద్ద గోతి ఏర్పడింది. రాత్రివేళ ఎవరైనా వాహనదారులు రోడ్డు ప్రక్కన వెళ్తే పెద్ద ప్రమాదం జరగనుంది. చాలా రోజులుగా ఈ గోతి ఉన్న గతంలో ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ఈ గోతిని పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ గృహాలు కేటాయించాలి

**భవన నిర్మాణ కార్మికుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీలో స్వామి మాట్లాడుతూ...రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని,ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకో వాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

# జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలి



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ గారి 123 వ జన్మదిన పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట మరియు రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని, వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో, వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు అత్తే చంద్రమౌళి, మేడగొని. సతీష్, మాజీ తాజ ఎంపీటీసీ పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో డ్రగ్స్ పట్టివేత

**మాదాపూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** అయ్యప్ప సొసైటీలో పాముపర్తి నవదీప్ సాయి చరణ్ డ్రగ్స్ మ్ముతున్నారనే సమాచారం అందిండంతో ఎస్ టి ఎఫ్ టీం దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో ఇద్దరి నుంచి 3.2 గ్రాముల ఎండిఎం 66 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ నాగరాజ్ తెలిపారు. నిందతులిద్దరిపై కేసు నమోదు చేసారు.

స్వాగతం పలికారు. మొదటగ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ అనంతరం ఐడీఓసీ మొదటి అంతస్తులోని స్టేట్ ఛాంబర్ లో తేనేటి విందును స్వీకరించి కలెక్టర్, సీపీ లతో ముచ్చటించారు. అనంతరం 11:33 ని.లకు ఐడిఓసి నుండి సిడిపేట రూరల్ యంపీడిఒ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 43వ రాష్ట్ర మహాసభ కార్యస్థలికి బయలు దేరారు.



## సత్వర న్యాయంమే గ్రీవెన్స్ డే



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 : ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పంట బీమా పథకాన్ని అమలు చేయాలి



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం బిజెపి కార్యకర్తలు కలిసి సోమవారం రైతులు దానబోయిన రాజు భీమిరెడ్డి లక్ష్మారెడ్డి ల వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి వారిని సగౌరవంగా శాలువాతో సత్కరించారు. ఆహార పంట ఉత్పత్తిలో నిరంతరం శ్రమ కోర్చే రైతులకు ప్రధానమంత్రి పంట బీమా పథకాన్ని రాష్ట్రంలోని రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదు రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరి కడుపులు నింపే రైతులను గౌరవించి పూజించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి పంట భీమా పథకం ద్వారా కొంత ఊరట కలుగుతుందని అందువల్ల ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి వారి కుటుంబానికి భరోసాగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ జే వై ఎమ్ మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

హసన్ పర్తి కళాశాలలో ప్రిన్సిపల్ ఇందుమతి మతమార్పిడి మాఫియాను కొనసాగిస్తున్నారని, విద్యార్థినులను వేధింపులకు ప్రలోభాలకు గురిచేసి మతం మారుస్తుందని, బాలికల రెసిడెన్షియల్ కళాశాలలోకి బయటి నుండి క్రైస్తవ ఫాదర్ లను రప్పించి మతమార్పిడి జరిపిస్తున్నారని, 21 సంవత్సరాలుగా ఒకే దగ్గర తిష్ఠవేసిన ప్రిన్సిపల్ ఇందుమతి వ్యవస్థలన్నింటిని తనకు అనుకూలంగా మలచుకొని హసన్ పర్తి బాలికల రెసిడిన్షియల్ కళాశాలను చర్చిగా మార్చిందని, మతం మారడానికి ఇష్టపడని విద్యార్థినులపై జరుగుతున్న వేధింపులు



బరించలేక అనేకమంది విద్యార్థినులు తమ చదువులు మధ్యలోనే వదులుకుంటున్నారని, ప్రిన్సిపల్ భౌతిక వేధింపుల కారణంగా విద్యార్థినులు తీవ్ర భయంలో ఉన్నారని కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని, పై విషయాలకు సంబందించిన వీడియోలు ఫోటోల సాక్ష్యాలను సెక్రటరికి సమర్పించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల కేంద్రంగా సాగుతున్న మతమార్పిడులు అరికట్టాలని, ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో విఫలమైతే విశ్వ హిందు పర్షత్ ప్రత్యక్ష కార్యచరణకు సిద్దమవుతుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (94 ) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# కాఫీల దగ్ధం, కలెక్టర్ కు వినతి

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 : జాతీయ నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించాలని ఏపి రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు నగరంలోని లెనిన్ సెంటర్లో చట్టం కాఫీలను దగ్ధం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు దేశంలోని అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వరరావు మాట్లాడుతూ రాజధాని ఢీల్లీ సరిహద్దుల్లో రైతుల పాదయాత్రను, దీక్షలను అడ్డుకుని వారిపై తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. నోయిడా, గ్రేటర్ నోయిడా పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారిపై హత్యయత్నం, కుట్ర తదితర సెక్షన్ ల కింద కేసులు నమోదు చేసి లక్సర్ జైల్లో రైతులను నిర్బంధించటం దుర్మర్గమైన చర్యని వడ్డే విమర్శించారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఎస్ కెయం నాయకులకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా, రద్దు చేసిన చట్టాల్లోని విధానాలతోనే కొత్త చట్టాలు చేస్తుందని మండిపడ్డారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు మాట్లాడుతూ పంజాబ్ రైతు నాయకులు జగజ్జీత్ సింగ్ దల్లేవాల్ కు ఏమైన హాని జరిగితే కేంద్ర



ప్రభుత్వమే బాధ్యత వహించాలని నిలధీశారు. రైతుల డిమాండ్లపై రైతు ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ రైతులపై సాగిస్తున్న దమనకాండను తక్షణమే ఆపాలని కోరారు. అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ ఎగ్రికల్చరల్ మిషన్, నూతన మార్కెట్ చట్టం, నూతన సహకార చట్టం బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు దోచిపెట్టే చర్యల్లో భాగమే ఈ చట్టాలని వివరించారు. కౌలు రైతుల సంఘం జమలయ్య మాట్లాడుతూ రైతు సంఘాలు కోరుతున్న సి2ం50 మద్దతు ధరల చట్టం, రుణమాఫీ చట్టం, రైతుల, కౌలు రైతుల, వ్యవసాయ కార్మికుల పెన్షన్స్ కోసం, రైతుల డిమాండ్ల పరిష్కారం చేసే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు మల్నీడి యలమందరావు, పగడాల ఆంజనేయులు, డాక్టర్ కొల్లా రాజమోహన్, డి. హరినాధ్, మర్రెడ్డి వెంకటరెడ్డి, యు. మరీదు ప్రసాద్ బాబు, కాసాని గణేష్ బాబు, షేక్ గౌస్ మోహీద్దీన్, షేక్ మున్నీ, జీవి రంగారెడ్డి, కొప్పుల విజయబాబు, యం. హరిబాబు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం

### -జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి, కలని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా

### ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..





సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 : గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడానికి కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం గంభీరావుపేట్ మండలం లింగాన్నపేట(ఎర్రషేలక తండా)లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అశ్వినీ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హజారై ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించడాం జరిగిందని, ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి, రుద్రంగి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ ,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద



ఉందని, గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలను అభినందించిన జిల్లా ఎస్పీ.. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన ఎల్లారెడ్డిపేట్ అశ్విని హాస్పిటల్ వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ శ్రీకాంత్, వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు , సిబ్బంది పాల్గొన్నారు.




రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చు కుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీతభత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు.

కనక దేశాభివృద్దికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే అది అభివృద్దికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడించి రాజ్యాంగ సవరణకు పూనుకో వాలి. సమిలి కార్యరూపం దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది. ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో దేశంలో గత కొన్ని రోజులుగా

ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిసి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ధి చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.

తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు వరంగా మారాయి. కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్తుస్తున్నాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిధిలో వీటికి డిమాండ్ ఉంది. 3, 6, 9 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు కోట్లాదీ రూపాయల ఆదాయాన్ని తీసుకొస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆదాయం రూ.100 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతు న్నారు. తెలంగాణలో మొత్తం 56 రవాణా శాఖ కార్యాలయాలుం డగా.. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలోనే ఫ్యాన్సీ నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.రవాణా శాఖ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.90 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. దాంట్లో కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 3 జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో సుమారు రూ.74 కోట్ల ఆదాయం వచ్చింది. డబ్బున్నవారు ఎక్కువగా ఉండే ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో ఫ్యాన్సీ నంబర్లకు విపరీతంగా డిమాండ్ ఉంది.ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం సిరీస్ నంబరు 09 కావటంతో.. ఇక్కడి ఫ్యాన్సీ నంబర్లకు డిమాండ్ అధికంగా ఉంది. 1, 9, 99, 999, 9999 దక్కించుకునేందుకు వాహనదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది 9999 నంబరుకు వేలంలో ఓ వాహనదారుడు రూ.25.5 లక్షలు వెచ్చించారంటే.. ఫ్యాన్సీ నంబర్ల ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ల కోసం వేలం నిర్వహిస్తోంది. దీంట్లో పాల్గొనేందుకు వాహనదారుల నుంచి ఫీజు వసూలు చేస్తారు. అది రూ.5 నుంచి రూ.50 వేల వరకు ఉంటుంది. అయితే.. ఫీజు రూపంలో చెల్లించే డబ్బు కంటే.. వేలం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్‌లో ప్రత్యేక నంబర్ల కోసం 73 వేల 463 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు రూపంలో రూ.32.57 కోట్లు వస్తే.. వేలం ద్వారా రూ.40.99 కోట్ల ఆదాయం వచ్చింది.తెలంగాణలో 0333, 0666, 0999, 0234, 1234, 0001, 0009, 0003, 0786 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ఎక్కువమంది 9 నంబర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కారణంగానే ఖైరతాబాద్ కార్యాలయానికి ఎక్కువ ఆదాయం వస్తోందని చెబుతున్నారు. చాలామంది ప్రముఖులు ఇక్కడే నంబర్లు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

# గులాబీ ముళ్లేనా.. నేతలను చుట్టుముడుతున్న కేసులు

హైదరాబాద్ , యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23: అధికారం కోల్పోయిన తర్వాత తొలి ఏడాది బీఆర్ఎస్ పార్టీకి ప్రశాంతంగా గడిచి పోయింది. కేవ లం ఢిల్లీ లిక్కర్ కేసు తప్పితే పెద్దగా ఇబ్బందులు రాలేదు. కాకపోతే నేతలు వలసపోవడం కాస్త కుంగ దీసింది. ఇప్పటికే ఆ పార్టీని మేడిగడ్డ బ్యారేజ్ అంశం, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వీటికి సంబంధించి విచారణ జోరుగా సాగుతోంది. వచ్చే నెల చివరికి నివేదిక రానుంది. దీనికితోడు ఫార్ములా ఈ -రేస్, ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్టు వంటి కొత్త సమస్యలు తరుముకుంటూ వచ్చేశాయి. దీంతో ఏం చెయ్యాలో తెలియక తికమకపడుతున్నారు కీలక నేతలు.పదేళ్లు అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ నేతలకు అతి విశ్వాసం అమాంతంగా పెరిగి పోయింది. దాని ఫలితమే ఈ సమస్యలకు కారణం. ఈ లెక్కన కారు పార్టీ నేతలు కోరి తెచ్చుకున్న కష్టాలేనన్న మాట. ఆనాటి పాలకులు చాలా లాజిక్‌లు మిస్సయ్యారు.రాజకీయ నేతలు ఎక్కువ కాలం అధికారంలో ఉండరన్నది తొలి పాయింట్. రాజకీయాల్లో ఉంటారు.. కానీ అధికారం తక్కువ సమయంలో ఉంటారన్నది రెండోది. అధికారంలో ఉన్నప్పుడు అత్యంత బాధ్యతతో వ్యవహరించా ల్సి ఉంటుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడే చూస్తున్నాం.తామే అధికారంలో ఉంటామనే అతి విశ్వాసం కూడా బీఆర్ఎస్‌ను కిందికి పడేలా చేసింది. ఒక్కోసారి తొందరపాటు చర్యలు నేతల మెడకు చుట్టుకుంటాయి. నిబంధనలు అతిక్రమించి చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవడం మరింత ఇబ్బందులకు గురి చేస్తుంది. అధికారం పోయిన తర్వాత పైసమస్యలు నష్టాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.కేటీఆర్ చేసిన పనే ఇందుకు ఓ ఎగ్జాంపుల్. గత ప్రభుత్వంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రి అని




చాలామంది నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతారు. నన్నెవరు ఏం చేస్తారు.. అధికారం మా శాశ్వతం అని అనుకున్నారు. అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.ఫార్ములా ఈ -రేస్ గురించి కేబినెట్ దృష్టికి తెస్తే సంతకాలు పెట్టకుండా ఆపే శక్తి ఎవరికైనా ఉందా? కేబినెట్ అప్రూవల్ అనేది ఐదు నిమిషాల పని. హెచ్ఎండీఏకు ఎలాగూ కేటీఆర్ డిపార్టుమెంట్. దానికి ఛైర్మన్ ముఖ్యమంత్రి, ఉపాధ్యక్షుడు కేటీఆర్. ఇక ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ గురించి అప్పటి మంత్రి హరీష్‌రావు ఫోన్ చెప్పినా సరిపోయేది. ఆ తర్వాత ఆర్బీఐ నుంచి అనుమతి ఈజీగా అయ్యేది.వీటిని కేటీఆర్ ఎందుకు ఉపయోగించులేదన్నది అసలు విషయం. అంటే దీని వెనుక ఏదో జరిగిందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా మొదలైపోయింది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి పుస్తకాలు చదువుతానని ఓపెన్‌గా చెప్పారు కేటీఆర్. పాదయాత్ర చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని నోరు జారడం వంటివి ఒక్కోసారి వెంటాడుతాయి.ముఖ్యనేతలకు కేసులు వెంటాడడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు మిగతా నేతలు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. కుదురుకుంటే ఓకే.. లేకుంటే అన్నీ సర్దుకుని కారు దిగే ఆలోచన కొందరున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

## నాలుగ రోజుల పాటు సొతూరులోనే మకాం

కడప, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్23 : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నేటినుంచి పులివెందులలో పర్యటించ నున్నారు. మంగళవారంనుంచి నాలుగు రోజుల పాటు సొంత నియోజవర్గంలో జగన్ పర్యటిస్తారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని.. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పర్యటన మొదలవుతుంది. ఈ నెల 27న సాయంత్రం తిరిగి బెంగళూరుకు వెళ్ళిపోతారు. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు. 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించి.. పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారు. ÷ులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో వైఎస్ జగన్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి వైఎస్ జగన్ హాజరవుతారు. అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

# ఉత్తరాఖండ్ లో విరిగిపడుతున్న కొండ చరియలు

డెహ్రాడూన్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23 : ఉత్తరాఖండ్ ధార్చులలోని తవాఘాట్ సమీపంలోని హైవేపై ఉన్న పెద్ద కొండలో కొంత భాగం పగుళ్లు వచ్చి రోడ్డుపై పడిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విరిగిపడుతున్న రాళ్ల భాగాలు, మట్టితో ఆ ప్రాంతమంతా భయంకర వాతావరణం నెలకొంది. ఈ రహదారి చైనా సరిహద్దును కలుపుతుంది. ఉవ్వెతున ఎగిసిపడుతున్నట్లుగా కొండలో ఒక వైపు భాగం నుంచి కొంత విరిగిపడడం మనం చూడొచ్చు. ఇలాంటి ఎత్తైన కొండలు ఉన్న ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.లేదంటే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే.. భారీ కొండచరియ విరిగిపడుతున్నప్పుడు కొందరు ఆ దృశ్యాలను తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న ఃఖీూ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. ధార్చుల గుంజి హైవే నుంచి ఃఖీూ బృందాలు చెత్తను తొలగించే పని నిమగ్నమై ఉన్నాయి.

# ఆకుపచ్చ రంగుగా మారిన మంజీరా వాగు..

చిలిపిచెడ్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23: మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో గల అతి ప్రసిద్ధిగాంచిన శ్రీ చాముండేశ్వరి ఆలయ పరిసర ప్రాంతంలో గల మంజీరా నదిలో ఉన్నట్టుండి స్వచ్ఛమైన నీరు కాస్త ఆకుపచ్చ రంగులోకి మారి ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు స్నానాలు చేసేందుకు వాగులోకి వెళ్లగా ఆ వాగులో ఉన్న ఆకుపచ్చ రంగులో మారిన నీటిని చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. స్వచ్ఛమైన నీళ్లు ఆకుపచ్చ రంగులో మారడానికి నది ప్రవాహంలో వివిధ ఫార్మా కంపెనీల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు, రసాయనాలే కారణం అంటున్నారు. వాటి ద్వారానే నీళ్లు కలుషితమవుతున్నాయని, దీంతోనే ఈ స్వచ్ఛమైన నీరు కాస్త ఆకుపచ్చ రంగులో మారి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారు. అమ్మవారి సన్నిధిలో గల మంజీరా నదిలో స్నానాలు చేస్తే పాపాలు తొలుగుతాయని అక్కడి భక్తుల నమ్మకం. అలాంటిది మంజీరా నదిలో ఆకుపచ్చ రంగులో నీళ్లు కనిపించడంతో



స్నానాలు చేసేందుకు వీలు లేకుండా పోయింది. స్నానాలు చేయకుండానే దైవ దర్శనానికి ఎలా వెళ్లాలని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీటిని కలుషితం చేస్తున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు. వాగులోని నీళ్లలో స్నానాలు చేసేందుకు భక్తులు జంకుతున్నారు.

# జగన్ బ్రేచేవాడెవడురా..

కడప, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ వేడిగానే ఉంటాయి. అధికారంలోకి వచ్చేందుకు రాజకీయపార్టీలు ప్రయత్ని స్తుంటాయి. అయితే వైసీపీ అధినేత జగన్ చేస్తున్నప్రయత్నాలు మాత్రం పెద్దగా సక్సెస్ కావడం లేదు. ఎందుకంటే ఆయన ఆలోచన మారకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో? దాన్ని కోల్పోయిన తర్వాత కూడా ఆయన అలాగే వ్యవహరిస్తున్నారు. తన సంక్షేమ పథకాలు తనకు మరోసారి అధికారాన్ని తెచ్చి పెడతాయని నమ్ముతున్నారు. అదే నమ్మకాన్ని నేతల్లో డంప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్పించి తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలను పునరాలోచిస్తామని ఒక్క మాట కూడా చెప్పకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.. వైఎస్ జగన్ బెంగళూరులో ఉంటూ అప్పుడప్పుడు తాడేపల్లికి వచ్చిజిల్లా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ నేతలకు తన మనసులో మాటను చెబుతున్నారు. చంద్రబాబు చేస్తున్న తప్పిదాలు తమకు వరాలుగా మారతాయని అంటున్నారేకానీ, గత ప్రభుత్వంలో తాము ఏం తప్పులు చేసిందీ? ఆ తప్పులు మరోసారి పునరావృతం కానివ్వమన్న హామీని మాత్రం జగన్ నేతలకు ఇవ్వలేకపోతున్నారు. సంక్షేమ పథకాల విషయాలు సరే. ఇక మద్యం వంటి కీలకమైన అంశాలపై తన విధానాన్ని పునస్సమీక్షించుకుంటానని చెప్పడం లేదు. పైగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీలో లోపాలను ఎత్తి చూపుతున్నారు. అంటే తాను అమలు చేసిన విధానమే సరైనదని జగన్ ఇప్పటికీ భావిస్తున్నట్లే కనపడుతుంది.నెలకు పదివేలు అభివృద్ధి విషయంలో... సీనియర్ నేతలు కూడా గత ఎన్నికలలో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు కావడానికి మద్యంపాలసీ కారణమని చెబుతున్నా జగన్ చెవికి ఎక్కినట్లు కన్పించడం లేదు. తాను ఉన్నానని, విన్నానని నాడు అన్న జగన్ ఇప్పుడు వినకుండా తన పంథాయే సరైనదన్న నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కేవలం మద్యం ఒక్కటే కాదు మూడు రాజధానుల అంశంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులు, అభివృద్ధికి సంబంధించిన అజెండా లేకపోవడం వంటివి గత ఎన్నికల్లో జగన్ ఓటమికి ముఖ్యకారణాలుగా చెబుతున్నారు. కరోనా సమయంలో కొంత పేదలకు, ప్రజలకు అండగా నిలిచారన్న పేరున్నప్పటికీ మిగిలిన విషయాల్లో మాత్రం జగన్ కు మైనస్ మార్కులే పడుతున్నాయి. అదే సమయంలో పోలవరం విషయంలోనూ జగన్ ప్రభుత్వం నాడు చూపిన అలక్ష్యం ప్రజల్లో ఆయన నాయకత్వం పట్ల నమ్మకం లేకుండా పోయింది. దీంతో పాటు ఒక సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం కూడా జగన్ కు రాజకీయ ఇబ్బందులు తలెత్తాయి. అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా ప్రభుత్వం హామీలు అమలు చేయకపోయినా అధికారపార్టీ అభివృద్ధిపై చేస్తున్న హడావిడి కొంత వారికే ప్లస్ అయ్యేటట్లు ఉంది. అందుకే జగన్ వెంట నడిచేందుకు కూడా నేతల నుంచి క్యాడర్ కూడా సిద్ధంగా లేరనట్లే కనిపిస్తుంది. వచ్చే నెల మూడవ వారం నుంచి జగన్ చేపడుతున్న జిల్లాల పర్యటనలో ఫ్యాన్ పార్టీ క్యాడర్ మాత్రం ఒకింత దూరంగానే ఉంటారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఆరు నెలలకే తమను రోడ్ల మీదకు రావాలని పిలుపునివ్వడం కూడా సరికాదన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ పర్యటనలు ఎంత మేరకు సక్సెస్ అవుతాయన్నది చూడాల్సి ఉంది.

గా చేసుకొని వీరేందర్ జోషి అనే వ్యక్తి ఏకంగా సన్నీ లియోన్ పేరిట ఫేక్ అకౌంట్ తెరిచి డబ్బులు కొట్టేస్తున్నాడు.. ఈ విషయాన్ని గుర్తించిన అధికరులు సన్నీ లియోన్ పేరుతో ఉన్న అకౌంట్ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అన్నా క్యాంటీన్ ముందు అదో మాదిరి మత్తైన వాసన..!



**మాచర్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడ్డ అన్న క్యాంటీలు ఇటీవల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన అన్నా క్యాంటీన్స్ పున:ప్రారంభించారు. ఐదు రూపాయలకే పేదలకు అల్పాహారం, ఆహారం అందిస్తున్నారు. దీంతో పూట కూడా గడవని పేదలు.. అన్నా క్యాంటీన్లలోనే కడుపు నింపుకుంటున్నారు. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాయలం ఎదుట అన్నా క్యాంటిన్ మూడు నెలల క్రితం ప్రారంభించారు. దాన్ని సుందరంగా తీర్చి దిద్దారు కూడా ఇందులో భాగంగా అన్నా క్యాంటిన్ ముందు మొక్కలు పెంచుతున్నారు. అయితే కొంతమందికి డౌట్ వచ్చి చూడగా ఆ మొక్కల్లో గంజాయి మొక్క పెరుగుతోంది. గంజాయి మొక్క చూడటానికి బంతి పువ్వు మొక్కలా ఉంటుంది..దీంతో అందరూ దాన్ని బంతి మొక్కే అనుకుంటూ వున్నారు. అయితే అనుమానం వచ్చి చూడగా అది గంజాయి మొక్కగా తేలింది. ఆ మొక్క ఆకులు కూడా తుంచినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో మరింత డౌట్ పెరగడంతో.. నిర్వాహకులు వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసులు క్యాంటిన్ వద్దకు వచ్చి పరిశీలించి మొక్కను స్టేషన్ తరలించారు.. అయితే ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా అక్కడ మొక్క నాటారా లేక గతంలో మూతపడి ఉన్న సమయంలో ఎవరైనా గంజాయి సేవించిన వాళ్లు పడేసి ఉంటారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే అన్నా క్యాంటిన్ వద్ద గంజాయి మొక్క పెరగడం మాచర్ల పట్టణంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది..

# టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమానికి మంత్రి లోకేష్ అండ

**-సాయం అందించాలని ఎక్స్ ద్వారా విజ్ఞప్తి**

**-అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి భరోసా**

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జునరెడ్డికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. నెల్లూరు పట్టణానికి చెందిన కె.మల్లికార్జునరెడ్డి నారా లోకేష్ సేవా సమితి పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జున రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా ఉన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏడాది క్రితం పక్షవాతం కూడా రావడంతో పరిస్థితి విషమించింది. చికిత్స తీసుకుని కోలుకున్నారు. నెలక్రితం తిరిగి పక్షవాతం రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించారు. ఆపరేషన్ చేసి వైద్యులు ఒక కాలును తొలగించారు. మరోకాలు పక్షవాతానికి గురికావడంతో నడవలేని పరిస్థితి. మల్లికార్జునరెడ్డి దుస్థితిని పార్టీ నాయకులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ గారి సూచనతో పురపాలక శాఖ మంత్రి నారాయణ వీడియో కాల్ ద్వారా మల్లికార్జునరెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని, త్వరలో స్వయంగా కలుస్తానని భరోసా ఇచ్చారు. సాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ కు మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్నం నరేందర్ రెడ్డికి ఊరట

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయిం చారు. విచారణ జరిపిన న్యాయస్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. డిసెంబర్ 19న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కాగా, తాజాగా మరో కేసులోనూ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

మరణించిన వారి ఓట్లు మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా గానీ వారి కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ తీసుకొని గాని తొలగించాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి ఎపిక్ కార్డులు పంపిణి చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.సూపర్ చెకింగ్ ఫారం లను త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో ఉన్న ఫొటోలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజవర్గాల పరిధిలో 1205 పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 5,15,617 అలాగే పురుషుల ఓట్లు 4,92,446 ఉన్నాయని మొత్తం 10,08,120 ఓట్లు ఉన్నాయని వాటిలో వికలాంగుల ఓట్లు 18044 ఉన్నాయని,18-19 సంవంత్సరాల వారివి 20,664 ఓట్లు ఉన్నాయని అలాగే 85 సంవత్సరాలు పై బడిన వారు 7357 మంది ఉన్నాయని తెలిపారు. జిల్లా లో 1205 బి యల్ ఓ లు, 121 సూపర్ వైజర్లు విధులు నిర్వహిస్తున్నారని లింగ నిష్పత్తి 1045 ఉన్నదని, అలాగే ఓటర్ జనాభా నిష్పత్తి 755 గా నమోదు అయినదాని తెలిపారు.జిల్లాలో నవంబర్ 9,10,23 అలాగే 24 216,ఫారం -7 లు 43,ఫారం -8 లు 129 మొత్తం 388 దరఖాస్తు లు వచ్చాయని వివరించారు.ఇప్పటి వరకు జిల్లాలో ఫారం -6, 7,8, 15,726 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 12,916 ఆమోదం తెలపటం జరిగిందని అలాగే 2761 తిరస్కరించటం జరిగిందని , మిగిలిన 49 ధరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు.ఓటర్ల జాబితాపై పలు మార్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించమని,మరణించిన వారి ఓట్లు డెత్ సర్టిపికెట్ ద్వారా గాని కుటుంబ సభ్యుల అనుమతి తో గానీ తొలగిస్తామని,ఎక్కువ ఓట్లు నమోదైన అలాగే తొలగించిన పోలింగ్ కేంద్రాల ఓట్లను పరిశీలన చేస్తామని, సూపర్ చెక్ ఫారం లు త్వరగా పరిష్కరిస్తామని, ఎపిక్ కార్డు లు జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి పంపిణి చేస్తామని రోల్ అబ్జర్వర్ కి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్ డి ఓ లు వేణు మాధవ్, సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, వేణు తహసీల్దార్ లు, ఎలక్షన్ డి టి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ఠీవి మన పి.వి

**ప్రముఖ విద్యావేత్త, కవి, గాయకులు భవిష్య విద్యా సంస్థల అకాడమిక్ డీన్ కొంపల్లి దశరథ**

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** భారతదేశంలో ప్రధానమంత్రి అధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు ఒకే ఒక్క తెలుగు వాడు పీవీ నరసింహారావు అని ప్రముఖ విద్యావేత్త,కవి, గాయకుడు, హైదరాబాద్ భవిష్య విద్యాసంస్థల అకడమిక్ డీన్ కొంపెల్లి దశరథ తెలిపారు. సోమవారం అరవింద్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు 20 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మన అందరి అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన తెచ్చిన భూసంస్కరణలు భారతదేశ చరిత్రలోనే గొప్ప మలుపుకు పునాది వేశాయన్నారు. దేశంలో మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రణాళిక బద్ధంగా తెచ్చిన ఆశ్రమ పాఠశాలలు మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. చిన్నాభిన్నమైన దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానిగా గాడిలో పెట్టేందుకు లిబర్లైజేషన్ గ్లోబలైజేషన్ విధానాలతో భారతదేశం ప్రపంచంతో పోటీపడేలా బాటలు వేశారని తెలిపారు. పివి పరిపాలన దక్షుడే కాకుండా గొప్ప సాహితి వేత్త,సంఘసంస్కర్త అని కొనియాడారు. రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న తనకు ప్రియమైన సాహిత్య కృషి, కంప్యూటర్ను ఉపయోగించడము వంటి పనులు చేస్తూనే ఉండే వాడని,అతను చేసిన సాహిత్య కృషికి గుర్తింపుగా సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారన్నారు. అతనీ రచనల్లో ప్రఖ్యాతి చెందినది, ది ఇన్సైడర్ అనేది ఆయన ఆత్మ కథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాదమైందన్నారు. పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు అని 17 భాషల్లో అనర్గళంగా



మాట్లాడగలరన్నారు. కోబాల్, బేసి,క్ యూనిక్స్ ప్రోగ్రామింగ్ వంటి మెషిన్ భాషలలో కూడా ప్రవేశం ఉందన్నారు. సహస్ర ఫన్ విశ్వనాథ సత్యనారాయణ రాసిన వెయ్యి పడగలకు హిందీ అనువాదం. ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి అందుకున్నారన్నారు. ఫన్ లక్షత్ కోన్ గతో అన్న మరాఠీ పుస్తకానికి తెలుగు అనువాదం అబల జీవితం అని అన్నారు. ప్రముఖ రచయిత్రి జయప్రభ కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించాడన్నారు. తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంలో గొల్ల రామవ్వ కథ విజయ కలం పేరుతో కాకతీయ పత్రికలో 1949లో ప్రచురితమైందన్నారు. ఇవేగాక మరెన్నో వ్యాసాలు కలం పేరుతో వ్రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల సూర్యాపేట డివిజనల్ మేనేజర్ నామాల గురుమూర్తి, శ్రీరాములు, శ్రీనివాస చారి, మాధవి నల్గొండ డివిజనల్ మేనేజర్ వీరేష్ నవీన్ కుమార్ కోదాడ డివిజనల్ మేనేజర్ వెంకటేష్ రంగారెడ్డి డివిజనల్ మేనేజర్ శ్రీపతిరావు హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ గోపాల్, లింగమూర్తి, వరంగల్ డివిజనల్ మేనేజర్ ఇండ్ల జయప్రసాద్ అరవింద్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు

మొదటిపేజీ తరువాయి...

సోమవారం హైదరాబాద్ మాదాపూర్ దస్పల్లా హొటల్ లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా 31వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి శ్రీధర్ బాబు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తాం. కోటీశ్వరులుగా తయారు చేస్తామని, ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున శిల్పారామం దగ్గర డ్వాక్రా మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన మహిళా శక్తి బజారును ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించామని, ఈ ఏడాది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రూ. 20 వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రాబోయే ఐదు సంవత్సరాల్లో వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాలను మహిళలకు ఇచ్చి కోటీశ్వరులుగా తయారు చేస్తున్నాం.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు..పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని ప్రభుత్వం మహిళలకు ఇస్తుంది. పెట్టుబడికి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తుందని తెలిపారు. అంబానీ ఆదానీలనే కాకుండా సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేసిన ప్రజా ప్రభుత్వం మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తుంది. వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్ ద్వారా కొనుగోలు చేసి వారికి ప్రతి నెల బిల్లులను చెల్లిస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, సమాజంలో సగభాగం ఉన్న



మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం ఇప్పటివరకు కోటి మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేశారని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో మహిళలకు ఆలోచనలో మార్పు వచ్చింది. ప్రపంచంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలాని ఆలోచిస్తున్నారని, మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు. అదే విధంగా బెస్ట్ ఆఫ్ ద బెస్ట్ అవార్డులను మహిళలకు అందజేశారు.

కమిషనర్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బ్రిటిష్ వారు మన దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశించినప్పుడు రేనాటి నరసింహారెడ్డితో వెన్నంటి పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి చిహ్నంగా జనవరి 11న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం సంతోషమ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య , నవీన్ , గోపి , విజయ్, నాగేశ్వరరావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు కడితే దొర అవుతాడా?

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోదాముల్లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు సీరియస్ అయ్యారు. ఈ కేసులో పేర్ని నానికి సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. విచారణలో భాగంగా అధికారుల పాత్ర ఉంటే చర్యలు తీసుకుం టామన్నారు. రేషన్ బియ్యం కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫార్సు చేస్తానన్నారు. తప్పు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా? అని మంత్రి ప్రశ్నించారు. పదేపదే నీతి వ్యాఖ్యలు చెప్పే పేర్ని నాని.. ఇపుడు ఎక్కడ ఉన్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. పేదల బియ్యం కొట్టేసిన పేర్ని నానిని పంది కొక్కులా చూడాలి. నీతులు చెప్పే నాని ఇప్పుడు అడ్రస్ లేరు. దొంగ పనులు చేసి.. నిత్యం నీతులు చెప్పేవా రు. తప్పు చేసి డబ్బులు కడితే దొర అవుతాడా?. పదేపదే నీతి వ్యాఖ్యలు చెప్పే నాని.. ఇపుడు ఎక్కడ ఉన్నారు?. పేర్ని నాని కుటుంబం స్కాం చేసింది వాస్తవం, అది స్వయానా నాని ఒప్పుకున్నారు. దారి మళ్లిన పీడీఎస్ రైస్ స్కాంపై వివరణ ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారు. తప్పు చేయనపుడు దొంగలా తప్పించుకొని తిరగడం ఎందుకని ప్రశ్నిం చారు. తప్పు చేసిన ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు. స్కాంపై సిట్ ఏర్పాటుకు సిఫార్సు చేస్తాను. విచారణలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. కక్ష సాధింపు చేయాల్సిన మాకు అవసరం లేదు. కక్ష సాధింపు చేస్తే స్కాంలో ఉన్న పేర్ని నాని కుటుంభం మొత్తాన్ని జైలుకు పంపేవాళ్లం. కానీ మేము అలా చేయలేదు' అని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. పేర్ని నాని అధికార దుర్వినియోగానికి పాల్పడి రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించారని ఆరోపణలు ఉన్నాయి. 32,00 బస్తాల రేషన్ బియ్యం తగ్గిన ట్టు అధికారులకు నాని లేఖ రాయగా.. అధికారుల పరిశీలనలో 3,708 బస్తాలు తగ్గినట్టు తేలింది. బియ్యం తగ్గడంపై 2 దఫాలుగా రూ. 1.70 కోట్లు పేర్ని నాని చెల్లించారు. గోదాములు నాని భార్య జయసుధ పేరుతో ఉండటంతో పోలీసులు ఆమెపై కూడా కేసు నమోదు చేశారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన -మంత్రి పొన్నం

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని జిల్లెల్లగడ్డ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత విద్యార్థులకు అందిస్తున్న మెనూ పాటించాలని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు హాస్టల్ వాటర్ ప్లాంట్ పరిశీలించి విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా ట్యాంక్ లు ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలని తెలిపారు. పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థులకు అలాగే వంటకి ఉపయోగపడే మొక్కలు నాటాలని మునగ, జామ, మామిడి, కూరగాయలు లాంటి తదితర మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ కి ఆదేశించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో బుష్ క్లియరెన్స్ చేయాలని అధికారుల కు ఆదేశించారు.

అలహాబాద్, : కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు



పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఖారాస్‌లోని అన్ని ప్రవేశాల వద్ద పోలీసులను మోహరింప జేస్తామని.. తాము చేసిన మార్గదర్శకాలను పాటించేలా చూస్తామని నాగ సన్యాసులు చెప్పారు. ఎవరైనా దోషులుగా తేలితే శిక్ష అనుభవించాల్సిందే నని చెప్పారు. అఖారాకు చెందిన మహిళా సన్యాసి దివ్య గిరి ఈ మార్గదర్శకానికి మద్దతు ఇస్తూ మహిళా సన్యాసుల అఖారాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అఖారా వెలుపల ఒక మహిళా సాధువును ఉంచుతామని వారు వారి నుదిటిపై తిలకం పెట్టుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించనున్నామని చెప్పారు. ఃారతీయ సంస్కృతి త్రివేణీ సంగం పవిత్రతను కాపాడేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నాగ సన్యాసులు స్పష్టం చేశారు. నాగ సన్యాసిలు తమ అఖారాలు దీనితో సంబంధం ఉన్న సాధువులు మొత్తం జాతర ప్రాంతాన్ని గమనిస్తారని చెప్పారు.

దుండిగల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23: ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు పరోక్షంగా సహకరిస్తుండడంతో విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. దుండిగల్ మండల పరిధిలోని డీ పోచంపల్లి సర్వే నెం. 120లో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. సంబంధిత కబ్జాలపై రెవెన్యూ అధికారులను వివరణ కోరితే కబ్జాదారుల నుంచి ఫోన్ కాల్స్ వస్తుండడం రెవెన్యూ అధికారుల తీరుకు అద్దం పడుతోంది. మండలంలో కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు లీకు వీరులుగా మారారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను అరికట్టేందుకు 59 జీవోపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ప్రస్తుత ప్రభుత్వం నుంచి స్పష్టంగా ఆదేశాలున్నా దుండిగల్ కాటేస్తున్నట్లుంది రెవెన్యూ అధికారుల తీరు, కబ్జాల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడుతూ కబ్జాదారులకు పరోక్ష సహకారం అందిస్తుండడంతో మండల పరిధిలోని విలువైన ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సింది పోయి కబ్జాలపై అధికారులను వివరణ కోరితే సంబంధిత అధికారులు కబ్జాదారులకు సమాచారం చేరవేస్తూ లీకువీరులుగా మారారు. మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నా కింది స్థాయి అధికారులు, సిబ్బంది చేతివాటంతో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నా యి. సంబంధిత ఆర్ఐ అండ తోనే ఇటీవల అక్రమ నిర్మాణా లు జోరుగా సాగుతున్నాయం టూ విమర్శలున్నాయి.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని



అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆదేశాలు

**కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతి ఆపొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ లేఖ రాసింది. అందులో భాగంగానే "సీజ్ ది షిప్"తో ప్రాచుర్యం పొందిన స్టెల్లా షిప్‌ను పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతయ్యే బియ్యం, నూకల విషయంలో అధికారులు తనిఖీల పేరుతో ఇక్కట్లు కలిగించొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఒకవేళ బియ్యం ఎగుమతులను అడ్డుకుంటే, అది కేంద్ర ప్రభుత్వానికి, విదేశీ ప్రభుత్వాలకు మధ్య జరిగిన ఒప్పందాలను ఉల్లంఘించడం అవుతుందని స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో ఆకలి నివారణ, అక్కడి ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఇండియా-ఆఫ్రికా మధ్య కుదిరిన గవర్నమెంట్ టూ గవర్నమెంట్ (జీటూజీ) ఒప్పందంలో భాగంగానే ఎగుమతి చేస్తున్నామని, తనిఖీల పేరుతో ఆటంకం పరచవద్దని సూచించింది. జీటూజీ ఒప్పందంలో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు బియ్యం, నూక ఎగుమతి అవుతోంది. ఇందులో రేషన్ బియ్యం ఉందనే అనుమానంతో ఎగుమతిని అడ్డుకుంటున్నారు. అది సరికాదని ఎన్‌సీఈఎల్ తన లేఖలో వివరించింది. ఎగుమతులకు ఆటంకం కలిగిస్తే అది ఇండియాతో కుదిరిన జీటూజీ ఒప్పందం ఉల్లంఘన అవుతోందని, అంతర్జాతీయంగా సమస్యలు వచ్చిపడతాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బియ్యం ఎగుమతులను అడ్డుకోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ విషయమై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరచూ ఎన్‌సీఈఎల్‌కు మెయిల్స్, ఫోన్లు చేస్తూ.. ఎగుమతులను నిలిపివేయడంపై ప్రశ్నిస్తోందని ఎన్‌సీఈఎల్ లేఖలో వివరించింది. రాష్ట్రంలోని రైతులు వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రైస్ మిల్లులకు పంపిస్తుందని, అందులో ఆడించిన రైస్‌ను ఫుడ్ కార్పొరేష్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి రాష్ట్ర ప్రభుత్వం పంపుతుంది. అయితే ఎఫ్‌సిఐకి పంపే బియ్యంలో కొంత వరకు తిరస్కరణకు గురవుతోంది. ఆ బియ్యాన్ని మిల్లులు నూకగా ఆడించి వాటిని బహిరంగ మార్కెట్లలో విక్రయిస్తారు. ఆ బియ్యం నూకలనే కేంద్ర ప్రభుత్వం తరపున ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని లేఖలో పేర్కొంది. నూకల్లో రేషన్ బియ్యం ఆనవాళ్లు 0.01 శాతం నుంచి 0.1 శాతం వరకు ఉంటాయని, అది సహజమేనని ఎన్‌సీఈఎల్ పేర్కొంది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నాయన్న కారణంతో.. పోర్టు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టు ద్వారా కేంద్రం తరపున తాము ఎగుమతి చేస్తోన్న నూక బియ్యంలో.. రేషన్ బియ్యం ఆనవాళ్ల పేరుతో నమూనాలు సేకరించి బియ్యాన్ని సీజ్ చేస్తున్నారని ఎన్‌సీఈఎల్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో స్టెల్లా షిప్‌ను కూడా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజుల్లో ఆ షిప్ కాకినాడ యంకరేజ్ పోర్టు నుంచి బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాకినాడ పోర్టులో బియ్యం షిప్‌లో లోడ్ చేసేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించదింది. బియ్యం ఎగుమతి చేసేందుకు అన్ని అనుమతులు ఉండటంతో.. ఈ నిర్ణయం తీసుకుంది. ఈఏడాది సెప్టెంబర్‌లో బియ్యం ఎగుమతులపై నిషేధాన్నికేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. బియ్యం ఎగుమతులను అనుమతించింది. తక్షణమే అమల్లోకి వచ్చేలా టన్నుకు కనీస ఎగుమతి ధర.. లేదా ఎంఈపీగా 490 డాలర్లని విధించింది. ఎంఈపీ అనేది ఒక ఉత్పత్తిని విదేశీ కొనుగోలుదారులకు విక్రయించడానికి ఉద్దేశించిన నిర్ణీత కనీస ధర. అంటే, ఈ ధర కన్నా తక్కువ ధరకు ఎగుమతి చేయడానికి వీలు లేదు. అతి తక్కువ ధరలకే భారీగా ఎగుమతులు చేయడాన్ని నిరోధించడానికి ఎంఈపీలను నిర్ణయిస్తారు.

# పివి తెలుగువాడు కావడం అదృష్టం

### వర్ధంత సందర్భంగా భట్టి నివాళి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్ వద్ద భట్టి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీపీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవ సరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# వంగరలో నవోదయ విద్యాలయం

### పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని లక్ష్మి గార్డెన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలు కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం. మత విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు తో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంది. భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి. మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్న, మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అందరూ బాగుండాలి ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నన్నారు. హుస్నాబాద్ లో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి ఆర్డీవో స్థలం అప్పగించాలనీ సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి,మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**కడప, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** కడప నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం వేళ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుర్చీ వ్యవహారంతో గందరగోళం నెలకొంది. సమావేశంలో ఎమ్ఎల్యే మాధవీరెడ్డికి కుర్చీ వేయకపోవడంతో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు దీంతో అక్కడ కొంత ఉద్రిక్తత ఏర్పడింది. సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాలక వర్గం, కడప ఎమ్మెల్యే మాధవి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో మేయర్, ఎమ్మెల్యే మాటల యుద్ధం జరిగింది. కాగా కడప కార్పొరేషన్‌లో తనకు కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిలబడే నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ గేటు బయట టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యేకు మద్దతుగా వారు ఆందోళనకు దిగారు. జయశ్రీ పేరుతో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నది ఎవరని మాధవి రెడ్డి ప్రశ్నించారు. గందరగోళం నేపథ్యంలో మేయర్ పోడియం వద్ద వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్పొరేటర్లు బైఠాయించి నిరసన చేపట్టారు. గతంలో కూడా కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మేయర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కుర్చీ వేయకుండా అవమానించారు. ఇప్పుడు కూడా ఆమె నిరసన తెలుపుతూ నిల్చొని మాట్లాడుతుండగా మేయర్ సురేశ్, కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మాట్లాడే అవకాశం తనకు ఉందని మాధవి అన్నారు.గత సమావేశాల్లో

### ముందుజాగ్రత్తగా 144 సెక్షన్ విధించిన పోలీసులు

వైఎస్సార్‌సీపీ మేయర్ తనకు కుర్చీ వేయకుండా అవమానించారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా సమావేశాలకు ముందు కార్పొరేషన్ ఆఫీసు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కడప కార్పొరేషన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. కాగా ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో 8 మంది కార్పొరేటర్లు చేరారు. సోమవారం ఉదయం 11 గంటలకు నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో కూడా ఎమ్మెల్యే మాధవి రెడ్డికి మేయర్ చాంబర్‌లో కుర్చీ వేయలేదు. మేయర్ సురేష్ బాబు, మాధవి రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. మహిళను అవమానిస్తారా.. ఇక్కడ కుర్చీ మీరు లాగేసినా ప్రజలు తనకు కుర్చీ ఇచ్చారని, కుర్చీల కోసం పోరాడాల్సిన అవసరం తనకు లేదని ఎమ్మెల్యే అన్నారు. సమావేశమంతా నిల్చొని మాట్లాడే శక్తి తనకుందన్నారు. మేయర్‌కు ఈ సలహా ఎవరు ఇచ్చారో తెలియదు కానీ, కడప నియోజక వర్గంలోని మహిళలను అవమానిస్తే.. వాళ్ల నాయకుడు సంతోషిస్తాడో.. లేకపోతే మేయర్, కార్పొరేటర్ల కుర్చీలు తీసివేస్తారేమో అన్న భయం పట్టుకుందో తెలియదుగానీ కుర్చీలాట మొదలెట్టారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ క్రమంలో సమావేశంలో గందరగోళం నెలకొంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ, మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. దీంతో కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సమావేశానికి హాజరైన స్థానిక తెదేపా ఎమ్మెల్యే మాధవీరెడ్డికి వేదికపై కుర్చీ ప్రవర్తిస్తున్నారు. ఆయనకు మహిళలంటే చిన్నచూపు. అందుకే మహిళలను నిలబెట్టారు. వైకాపా పాలనలో కుడి, ఎడమ వైపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు కుర్చీ వేయకపోవడంలో ఆంతర్యమేంటి? కడప అభివృద్ధిని కుంటుపరిచారు. ఇక్కడ జరిగిన అవినీతిపై మాట్లాడాలి. అవినీతిపై చర్చిస్తారనే సమావేశాలు జరగకుండా చేస్తున్నారు' అని మాధవీరెడ్డి విమర్శించారు. ఈ క్రమంలో మేయర్ సురేశ్ బాబు, ఎమ్మెల్యే మాధవీరెడ్డికి మధ్య వాదోపవాదాలు సాగాయి. కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే నిలబడే ఉన్నారు. మేయర్ కుర్చీకి ఒక వైపు తెదేపా, మరో వైపు వైకాపా కార్పొరేటర్లు నిల్చొని నిరసన తెలిపారు. మేయర్ కుర్చీ వెనక ఇరుపక్షాల వాదోపవాదనలు సాగాయి. పోటాపోటీ నినాదాలతో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. తెదేపా, వైకాపా కార్పొరేటర్ల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మేయర్‌కు క్షమాపణ చెప్పాలంటూ వైకాపా కార్పొరేటర్లు కింద బైఠాయించి నిరసన తెలిపారు. ఇదే సందర్భంగా సమావేశానికి ఆటంకం కలిగిస్తున్నారం టూ వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన ఏడుగురు కార్పొరేటర్లను సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ సురేశ్‌బాబు ప్రకటించారు. వైకాపా కార్పొరేటర్లను కూడా సస్పెండ్ చేయాలని తెదేపా సభ్యులు డిమాండ్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యేకు కుర్చీ ఇవ్వకపోవడంతో నగరపాలక సంస్థ కార్యాలయం బయట ఆమె వెంట వచ్చిన కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మేయర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళను గౌరవించాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయ పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు.



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ. వార్డు లోని ఎంప్లాయిస్ కాలనీలో ఈ యొక్క ఇల్లు అక్రమ కట్టడం కందికట్ల సంధ్య,, వైఫ్ ఆఫ్,మధుసూదన్,అనే ఇంటి యజమాని నూతన మున్సిపల్ నిబంధ నలను పాటించకుండా మున్సిపల్ ఆదాయానికి ఎగనామం పెడుతూ రాజకీయ నాయకుల అండదండలతో మమ్ములను అడిగే వారు లేరని ధీమాతో మున్సిపల్ నుండి సాధారణ గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా తన ఇష్టం వచ్చిన తీరుగా ఎలాంటి అనుమతులు లేకుండా పై అంతస్తు నిర్మించుకోవడం జరిగినదని కావున ఈ అక్రమ కట్టడంపై వెంటనే ఉన్నతాధికారులచే విచారణ జరిపించాలని సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు చెల్పూరి రాములు, ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు..

## సీఎం కప్ క్రీడా పోటీలలో బంగారు పతకం సాధించిన మధురా నగర్ సురభి



**చొప్పదండి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** సీఎం క్రీడా పోటీలలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్ బాల్ క్రీడలో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని యు.దీప్తి ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన యు. దీప్తికి పాఠశాల కరస్పాండెంట్ వీరేశం ప్రశంస పత్రంతో పాటు గోల్డ్ మెడల్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని దీప్తిని అభినందించారు.

# దివంగత ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి నివాళులు..

## జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్..





**జమ్మికుంట, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 23:** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, ఆదేశాల మేరకు, దివంగత ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ప్రధాని పి.వి నరసింహారావు, వర్ధంతి కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పి.వి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ,దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పివి నరసింహారావు, దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి ది అని నాయకులు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీవీ,ది అని అన్నారు. భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు. సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, అస్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్యాబోధన



**తాండూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు కృష్ణ పెల్లి మీనా తెలిపారు సోమవారం రోజున మాదారం అంగన్వాడి 3 కేంద్రంలో ఓం వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్నారులచే డ్రాయింగ్ వేయించడం జరిగింది . అలాగే కేంద్రానికి వచ్చిన తల్లులకు పిల్లల గురించి వారి మీద వికాసం వారి స్థితిగతుల గురించి వివరించడం జరిగింది . అలాగే ప్రతిరోజు చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఆటపాటలను నిర్వహిస్తూ నాణ్యమైన భోజనాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పర్యవేక్షణలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారానికి ఒకసారి వైద్య పరీక్షలు పిల్లల బరువు ఎత్తులను కూడా కేంద్రాల్లో చూపించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

### ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన మహనీయుడు పివీ

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పివి ఘాట్ లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం నివాళులు అర్పించారు. తలసాని మాట్లాడుతూ దేశం ఎంతో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో అభివృద్ధి కి కృషి చేసిన గొప్ప నాయకుడు పివి అని అన్నారు. 17 భాషలలో అనర్గళంగా మాట్లాడ గలిగే భాషా ప్రావీణ్యుడు పివి. ప్రపంచంలోని దేశాలకు భారతదేశ గొప్ప తనాన్ని చాటి చెప్పిన గొప్ప నాయకులు అయన. దేశానికి పివి నర్సింహారావు చేసిన సేవలకు లభించిన గౌరవం భారతరత్నఅని అన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి యువబలగం రామగుండం రీజియన్ వారి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి మైదానం నందు ఉదయం 7గంటలకు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిచే దాదాపు వంద మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి వారికి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్జీ త్రీ ఏరియా ఎస్ ఓ టు జిఎం రఘుపతి మాట్లాడుతూ సింగరేణి లో పనిచేసే యువ కార్మికులు అటు రక్షణ కూడిన ఉత్పత్తి లో కృషి చేయడంతో పాటు, సామాజిక బాధ్యతగా కార్మికులు అంత ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల ఒక వంద రూపాయలు జామచేస్తూ వచ్చిన మొత్తమును సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం చాలా సంతోషకరమైన విషయము అని, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శరణ్య గారిని అభినందిస్తూ, సింగరేణి యువ బలగం టీం సభ్యులు గతంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసరవస్తువులు, ఒక కాంట్రాక్టు కార్మికుడికి వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం, అలాగే ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో ఈ యొక్క బృందం సంఖ్య పెరిగి ఇంకా ఉన్నతమైన సేవ కార్యక్రమాలు చేయాలని సింగరేణి యువ బలగం టీం సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ య్నొక్క బృందానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్,సం తోష్, శేషీ కుమార్, మారుతి,బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పివీని దేశం మరచిపోదు

## టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** భారత రత్న మాజీ ప్రధాని పీవి నరసింహ రావు 20 వ వర్ధంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కర ణల పితామహుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహ రావు. కాంగ్రెస్ పార్టీ ఆస్తి పీవీ నరసింహారావు. గొప్ప సంస్కరణశీలి, మేధావి పీవీ నరసింహారావు చరిత్రను దేశం ఎన్నటికీ మర్చిపోదు. దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి.. దివాలా అంచున ఉన్న ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప ఆర్థిక వేత్త పీవీ అని కొనియాడారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

**-కడుపు నిండా పట్టెడన్నం తింటున్నామంటే అది రైతు చలువే**

**-సింగిల్ విండో లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు**

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 23:** రైతు లేనిదే రాజ్యం లేదని...రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిలకు శాలువాలు, రైతు కండువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు నారు వేసినప్పటి నుండి పంట చేతికచ్చే వరకు మట్టిలో మట్టయి రేయింబవళ్లు శ్రమిస్తే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదని, ఈ రోజు ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నా మంటే అది రైతు వల్లె అని, అలాంటి రైతులు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదని, అయినా సరే రైతులు మాతం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక వైపు అతివృష్టి, మరో వైపు అనావృష్టి అనునిత్యం రైతులను వెంటాడుతూనే ఉంటాయని, దేశాన్ని రక్షించే జవాన్ కు ఎంత ప్రాముఖ్యత ఉందో... పట్టెడన్నం పెట్టే రైతన్నలకు అంతే ప్రాముఖ్యత ఉందని అన్నారు. అలాంటి అన్నదాతలకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉం టుందని అన్నారు. భారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవంగా జరుపుకుంటామని, ఇతను చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారి చట్టం రద్దయి కౌలు దారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వల్లే ఈ రోజు అనేక మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రైతులకు క్వింటాళ్ కు రూ.500 బోనస్ అందిస్తుండటం తో రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. అలాగే రాబోయే సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అమలు కానుందని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సవాయి గణేష్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ గెలిచినా సౌతాఫ్రికా ఫైనల్ చేరుతోంది. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్‌ను సౌతాఫ్రికా ఓడిస్తే మాత్రం ఆ జట్టు ఫైనల్ రేసు నుంచి తప్పుకుంటుంది. ప్రస్తుతం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్.. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. తద్వారా సఫారీ గడ్డపై వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టుగా పాకిస్థాన్ చరిత్రకెక్కింది. వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో.. టెస్ట్ సిరీస్ కూడా క్లీన్ స్వీప్ చేస్తుందనే ప్రచారం రెండింటిలో, డ్రా చేసుకున్నా ఫైనల్ బెర్త్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఒకవేళ సౌతాఫ్రికా చివరి రెండు టెస్ట్‌ల్లో ఓడితే భారత్.. తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా ఫైనల్ బెర్త్ దక్కుతోంది. మరోవైపు ఆసీస్.. శ్రీలంకతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌ను గెలిస్తే ఫైనల్ చేరుతోంది. లేదంటే భారత్‌తో ఒకటి, శ్రీలంకతో ఒక్క మ్యాచ్ అయినా గెలవాలి. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాను టెస్ట్‌ల్లో కూడా పాకిస్థాన్ క్లీన్ స్వీప్ చేయాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

వచ్చాడు. దాంతో అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన తనుష్ కోటియన్‌ను చివరి రెండు టెస్ట్‌లకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్ట్‌తో పాటు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌కు తనుష్ కోటియన్ భారత జట్టుకు అందుబాటులో ఉండనున్నాడు. ఆఫ్ స్పిన్నర్ అయిన 26 ఏళ్ల తనుష్ కోటియన్ ముంబై తరఫున దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ప్రతిష్టాత్మక వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున తనుష్ కోటియన్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. 10 ఓవర్లు బౌలింగ్ చేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్ తరహాలో ఆఫ్ స్పిన్ వేయడంతో పాటు లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉండటం తనుష్ కోటియన్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం ఆసీస్ పర్యటనలో ఉన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్లు రవీంద్ర



జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో కూడిన స్పిన్ విభాగంలో తనుష్ కోటియన్ భాగం కానున్నాడు. ఇప్పటి వరకు 33 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన తనుష్ కోటియన్ 101 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. బ్యాటర్‌గా రెండు శతకాలతో పాటు 13 హాఫ్ సెంచరీలతో 1525 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన తనుష్ కోటియన్.. ఈ సీజన్‌లో మాత్రం అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే తనుష్ కోటియన్ ఎంపికపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# అద్భుతమైన ఫామ్‌లో ఉన్న బుమ్రా



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు అందరి వాదనలు తప్పని టీమిండియా నిరూపించి సిరీస్‌ను 1-1తో సమంగా ఉంచుకుంది. ఈ సిరీస్‌లో మూడు టెస్టు మ్యాచ్‌లు పూర్తయినా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు ఆధిక్యం సాధించలేకపోయింది. దీనికి అతిపెద్ద కారణం టీమ్ ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. అతను ఆస్ట్రేలియాను దాదాపు ఒంటరిగా ఎదుర్కొన్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు అతను మెల్‌బోర్న్‌లో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో తన పాత రికార్డును మార్చగలడు. ఒక సంవత్సరంలో 80 వికెట్లకు పైగా తీసిన రికార్డ్ బుమ్రా ఖాతాలో చేరింది. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. టెస్టు సిరీస్ గమనాన్ని నిర్ణయించడంలో ఈ మ్యాచ్ కీలక పాత్ర పోషిస్తుంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో వైట్‌వాష్‌కు గురైన అవమానాన్ని ఎదుర్కొని ఈ టూర్‌కు వచ్చిన టీమిండియా ఇప్పటివరకు ఊహించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇందులో హీరోగా బుమ్రా నిలిచాడు. బుమ్రా విధ్వంసక బౌలింగ్‌తో సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లోనే ఆధిక్యం సాధించి ఆస్ట్రేలియాకు షాకిచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా బలమైన పునరాగమనం చేసినా ప్రస్తుతం సిరీస్ సమమైంది. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. ప్రస్తుతం బుమ్రా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఏది ఏమైనప్పటికీ, మెల్‌బోర్న్ మైదానంలో అతని రికార్డు కూడా అద్భుతమైనది. అతను ఇక్కడ 2 టెస్టులు మాత్రమే ఆడాడు. అందులో అతను 4 ఇన్నింగ్స్‌లలో 13 అద్భుతమైన సగటుతో 15 వికెట్లు తీసుకున్నాడు. 2018లో తొలిసారి ఇక్కడ ఆడుతున్న బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లోనే 6 వికెట్లు పడగొట్టాడు. ఆ మ్యాచ్‌లో తన పేరిట 9 వికెట్లు తీశాడు.

# విషమించిన వినోద్ కాంబ్లీ ఆరోగ్యం



టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం మళ్లీ విషమించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కఠింగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే తన చిన్ననాటి సచిన్ టెండూల్కర్‌ను కలుసుకున్న 52 ఏళ్ల వినోద్ కాంబ్లీ.. అతని అపార్థం చేసుకున్నానని మీడియాకు తెలిపారు. తమ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ మెమోరియల్ కార్యక్రమంలో సచిన్‌ను కాంబ్లీ కలుసుకున్నారు. ఈ ఈవెంట్‌లో కాంబ్లీ వీల్‌చైర్‌లో కనిపించడంతో అభిమానులు, సహచర ఆటగాళ్లు ఆందోళనకు గురయ్యారు. కాంబ్లీ తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం ఇదే తొలి సారి కాదు. గతంలో ఆయన అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కానీ ఈసారి ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు 1983 వరల్డ్ కప్ జట్టు సభ్యులు ముందుకు వచ్చారు. అయితే ఇందుకు వారు ఓ కండిషన్ పెట్టారు. తాగుడు మానేసి రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్తానంటేనే సాయం చేస్తామని చెప్పారు. అందుకు కాంబ్లీ అంగీకరించాడు. తనకు వచ్చే పెన్షన్‌తో కాలం వెల్లదీస్తున్నానని, తన కుటుంబ సభ్యులు ఎంతో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనకు చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లీ గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బీసీసీఐ కూడా తనకు అండగా నిలుస్తుందని , అబెయ్ కురువిల్ల (మాజీ ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లీ చెప్పుకొచ్చారు. సచిన్ తనకు ఎప్పుడూ ఏమీ చేయలేదని అపార్థం చేసుకున్నానని చెప్పారు. గతంలో తనకు జరిగిన రెండు సర్జరీలకు సచినే సాయం చేశాడనే విషయం తర్వాత తెలిసిందన్నారు. తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని చెప్పుకొచ్చారు.





# స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్

స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి %వాణ×%లో 91 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా ఐదవ ఫిఫ్టీ ప్లస్ స్కోర్ కావడం గమనార్హం. ఈ కాలంలో ఆమె స్కోర్లు- 91, 77, 62, 54, 105లుగా నిలిచాయి. స్మృతి మంధాన తన ఇన్నింగ్స్‌లో 91 పరుగులతో 2024లో 600కు పైగా వన్డే పరుగులు పూర్తి చేసింది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో మూడోసారి 600కు పైగా పరుగులు చేసిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా ఆమె నిలిచింది. ఈ ఏడాది టీ20 ఇంటర్నేషనల్‌లో 600పైగా పరుగులు కూడా చేసింది. 2018లో కూడా రెండు ఫార్మాట్లలో ఇలా చేయడం గమనార్హం. స్మృతి మంధాన 2024లో అంతర్జాతీయంగా 1602 పరుగులు చేసింది. దీని ద్వారా మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక అంతర్జాతీయ పరుగులు చేసిన క్రీడాకారిణిగా సరికొత్త రికార్డు సృష్టించింది. 2024లోనే 1593 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన లారా వూల్‌వర్త్ రికార్డును బద్దలు కొట్టింది. స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో 50 ప్లస్ 71 సార్లు స్కోర్ చేసింది. అలాగే, ఇతర ఎడమచేతి వాటం కలిగిన భారతీయ క్రికెటర్లందరూ అంతర్జాతీయ క్రికెట్‌లో 78 సార్లు యాభై ప్లస్ స్కోర్లు సాధించారు. మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-5 జాబితాలో స్మృతి మంధాన పేరు మూడుసార్లు కనిపిస్తుంది. అంతకుముందు 2018లో 1291 పరుగులు, 2022లో 1290 పరుగులు చేసింది. స్మృతి మంధాన మహిళల వన్డేలో తొంభైలలో ఆరోసారి ఔట్ అయింది. ఈ విషయంలో ఆమె ఆస్ట్రేలియాకు చెందిన అలిస్ పెర్రీని సమం చేసింది. భారతీయుల్లో మంధాన తర్వాత ఇలా ఐదుసార్లు చేసిన లిస్టులో మిథాలీ రాజ్ ఉంది. 2024లో భారత్ తరపున స్మృతి మంధాన అత్యధికంగా 1602 పరుగులు చేసింది. ఆమెకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. దీని ద్వారా ఆమె ఈ సంఖ్యను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు. 868 పరుగులు చేసిన షెఫాలీ వర్మ పేరు భారతీయుల్లో తర్వాతి స్థానంలో ఉంది.

యదార్థవాది



# సీఎం రేవంత్‌రెడ్డిని కలవనున్న టాలీవుడ్ ప్రముఖులు



పుష్పా-2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ఇకపై ప్రీమియర్ షోలకు అనుమతి ఇచ్చేదిలేదని కాంగ్రెస్ సర్కార్ ప్రకటించింది. అదేవిధంగా సినిమా రేట్ల పెంపుకు అవకాశం లేదని స్పష్టం చేసింది. చారిత్రక, తెలంగాణ ఉద్యమం వంటి సినిమాలకు మాత్రమే టికెట్ల రేట్లు పెంపు అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినీ ప్రముఖులు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రామ్‌చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిని కలవడంపై నిర్ణయం తీసుకుంటామని నిర్మాత నాగవంశీ చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని వెల్లడించారు. సంధ్య థియేటర్ వద్ద అనుకోని ఘటన జరిగిందన్నారు. ఏ హీరో, నిర్మాత అలా జరగాలని కోరుకోరని చెప్పారు. సినీ పరిశ్రమ ఏపీకి తరలిపోతుందనేది అవాస్తవమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమకు అక్కడి ప్రభుత్వం సహకరిస్తున్నదని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో షూటింగ్‌లు జరుగుతున్నాయని చెప్పారు.




# క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ అలాగా : రామ్‌చరణ్



శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్లక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

# గూగుల్ సెర్చింగ్‌లో నెంబర్‌వన్‌గా.. త్రిప్తి డిమ్రీ



'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

# సీఎం నిర్ణయంతో సింగిల్ స్క్రీన్లు బతికిపోయాయి

## సీఎం నిర్ణయాన్ని స్వాగతించిన ఎగ్జిబిటర్లు

రానున్న రోజుల్లో బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం ఎగ్జిబిటర్లు మాట్లాడుతూ "కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్ యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలో అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయాలన్న నిర్ణయం నిర్ణయం కరెక్ట్ కాదు. బెనిఫిట్ షోల, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొస్తాం. పెంచిన టికెట్ రేట్ల బారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80 శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయి" అని విజేందర్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ ఇన్‌చార్జితో అల్లుఅర్జున్ మామ భేటీ



తెలుగు రాష్ట్రాల్లో హీటెక్కిస్తున్న సంధ్య థియేటర్ తొక్కిసలాట వివాదంలో రోజుకో ఎపిసోడ్ ఉత్కంఠను రేపుతోంది. ఈ ఇష్యుపై తెలంగాణ ప్రభుత్వం ఎంత సీరియస్ గాఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం వర్సెస్ సినీ ఇండస్ట్రీ అన్నట్లుగా మారింది వ్యవహారం. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి టీపీసీసీ ఇన్‌చార్జ్ దీప దాస్ మున్షీ ని కలవడం ఆసక్తికరంగా మారింది. సోమవారం హైదరాబాద్ కి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీప దాస్ మున్షీ వచ్చారు. గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలతో మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆమెని కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అల్లు అర్జున్ కేసుపై వ్యవహరిస్తున్న తీరు సంచలనంగా మారిన వేళా ఈ మీటింగ్ ఆసక్తిని రేపుతోంది. మరోవైపు కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మేమందరం ప్రెస్ మీట్ లో ఉండంగా అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి గారు గాంధీభవన్ వచ్చారు. ఆయన బయటకు వెళ్లిపోయాక నాతో ఫోన్ మాట్లాడారు. మళ్ళీ వచ్చి కలుస్తానని చెప్పారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి నా పాత మిత్రుడు, కాంగ్రెస్ వాది. చంద్ర శేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతా. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటాం. అల్లు అర్జున్ అంశంలో ఒక నిండు ప్రాణం పోయింది. మరొక ప్రాణం కొట్టుమిట్టాడుతుంది. 11 గా ఉన్న అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. ఆయనకు బెయిల్ వచ్చింది. దీనిపై రాజకీయ లబ్ధి పొందేందుకు చిత్ర సీమ చరిత్ర తెలియనివాళ్లు మాట్లాడుతున్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న కిషన్ రెడ్డి, తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీకు తెలీదా? వాళ్లు కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చిత్రసీమకు కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం వీళ్లకు తెలుసా? చిత్ర సీమ హైదరాబాద్ ఎలా వచ్చిందో వీళ్ళకు తెలుసా? పుష్ప 2కి కూడా వెసులుబాటు ఇచ్చింది ప్రభుత్వమే. రాజకీయ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని' హితవు పలికారు.

## ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావులేదు

సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదన్నారు. సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన అంశం కోర్టులో ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎక్స్ వేదికగా అన్నారు.

# ఇసారి ఆ తప్పు జరగదు : ప్రశాంత్‌నీల్

ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా- వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.